క్లుప్తంగా

'చమక్కులు' గ్రంథావిష్కరణ



గుడివాడ టౌన్: ప్రముఖ రచయిత వసుధ బసవేశ్వరరావు రచించిన చమక్కులు వ్యంగ్య లఘు కవిత పుస్తకాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు సక్రమంగా ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే దీటైన ప్రభుత్వం ఏర్పడుతుందని, మంచి పాలన లభిస్తుందని ఆర్‌సీపీ రెడ్డి అన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడం, రాజకీయ నాయకులు చేస్తున్న జిమ్మిక్కులు, వాటి వలన నష్టపోతున్న ప్రజలు, తదితర అంశాలను ప్రామాణికంగా తీసుకుని రచించిన ఈ పుస్తకం నిజాయతీగా ఓటు హక్కును వినియోగించుకోడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. సాహితీ స్రవంతి ప్రధాన కార్యదర్శి లంకా సురేంద్ర, కవులు జి.మరియా పీటర్, అవిర్నేని వెంకటేశ్వరరావు, చోడవరపు రూప, మోహన్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

పామర్రు: వేసవిలో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు చల్లని నీరు ఎంతో ఉపయుక్తం అవుతుందని పామర్రు గ్రామ కార్యదర్శి అబ్దుల్ సలీం పేర్కొన్నారు. స్థానిక నాలుగురోడ్ల కూడలి వద్ద గురువారం చలివేంద్రం ద్వారా ప్రజలకు తాగునీటిని అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ మాడుగుల శివనాగు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లు పెంచండి

కైకలూరు: ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 2024–25 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలని కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్ కోరారు. కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో గురువారం ఆయన సమావేశమయ్యారు. అధ్యాపకులు నూతన టెక్నాలజీని అలవర్చుకుని విద్యాబోధన చేయాలన్నారు. వివిధ విభాగాలకు చెందిన పనితీరును ప్రిన్సిపాల్ కె.సుజాతను అడిగి తెలుసుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ డి.ఉదయప్రకాశరావు, అధ్యాపకులు ఆర్.జాలబాబు, నున్న శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మజ్జిగ పంపిణీ

మండవల్లి: ఎంపీటీసీ పుట్టి మీనాకుమారి, మాజీ సర్పంచ్ పుట్టి సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. బ్రదర్ ప్రభుదాస్, కుందేటి నాగేశ్వరరావు, ఆరేపు వెంకటేశ్వరరావు, సొంటి వీరాంజనేయులు, పి.పవన్ కుమార్, ఎం.బ్రహ్మం, సీహెచ్ నరేష్ పాల్గొన్నారు.

పేదల నాయకులకే ఓటేద్దాం



ముదినేపల్లి రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పెత్తందార్ల తరఫున పోటీ చేస్తున్న నాయకులను తరిమికొట్టి పేదల నాయకులకే ఓటేద్దామని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. మండలంలోని చిగురుకోటలో రెండో రోజైన గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కామినేని శ్రీనివాస్ బడాబాబుల ప్రతినిధి అని అన్నారు. ఇలాంటి వ్యక్తులకు ఓట్లేస్తే పేదలకు ఎలాంటి మేలు జరగదన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) నిత్యం పేదలకు అందుబాటులో ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. టీడీపీ తరఫున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా మహేష్‌యాదవ్ వందల మైళ్ల దూరం నుంచి వచ్చి ఇక్కడ పోటీ చేయడం విడ్డూరమన్నారు. ఇలాంటి వ్యక్తి ప్రజలకు ఏవిధంగా అందుబాటులో ఉంటారో ఆలోచించుకోవాలని కోరారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులైన డీఎన్నార్, కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, ఎంపీటీసీ సభ్యురాలు పేరం నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు మోత్రు ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కట్టండి

మండవల్లి: నవరత్నాలతో పేదలకు అండగా నిలిచిన సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పెద్ద కోడలు దూలం శ్రీ అనుపమ అన్నారు. మండలంలోని అప్పాపురంలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి గురువారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, కైకలూరు ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)కు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి విజయం చేకూర్చాలని కోరారు. మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు సాయం చేస్తుంటే తట్టుకోలేని పెత్తందారులు

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



రామనపూడిలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని



ఎమ్మెల్యే కొడాలి నానికి హారతి ఇస్తున్న మహిళలు

గుడివాడరూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలకు సాయం చేస్తుంటే పెత్తందారులు చూసి తట్టుకోలేకపోతున్నారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. మండలంలోని రామనపూడి, చిరిచింతల, నూజెళ్ల, బిళ్లపాడు, చిన ఎరుకపాడు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత రామనపూడి గ్రామం వద్ద ప్రచారం ప్రారంభమైంది. ఎమ్మెల్యే కొడాలి నానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న కొడాలి నానికి ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులు పట్టారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు పచ్చి మోసగాడు అని ప్రజలందరూ చెబుతున్న పరిస్థితి ఉందన్నారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. వైఎస్సార్ సీపీ బ్రహ్మాండమైన మెజార్టీతో మరోసారి గెలవబోతుందన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పిల్లల చదువు కోసం అనేక పథకాలను సీఎం ప్రవేశపెట్టారన్నారు. పిల్లల చదువు కోసం అమ్మఒడితో పాటు గోరుముద్ద, విద్యా కానుక, విద్యా దీవెన వంటి పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చింది సీఎం జగన్ ప్రభుత్వమేనన్నారు. మంత్రి పదవుల్లో 68 శాతం ఎస్సీలు, బీసీలు, వెనుకబడిన వర్గాలు ఉన్నారని చెప్పడానికి గర్వపడుతున్నామన్నారు. ఈ ఎన్నికల్లో కూడా 50 సీట్లలో వెనుకబడిన వర్గాలకు సీఎం జగన్ కేటాయించి చరిత్ర సృష్టించారన్నారు. ప్రజలందరూ సీఎంకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, ఎంసీ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్, ఎంపీపీ గద్దే పుష్పరాణి, వైస్ ఎంపీపీలు గుంజా వంశీ, భట్టు నాగమల్లేశ్వరి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, సర్పంచ్‌లు మీగడ మురళీ, తోట రాంబాబు, పఠాన్ గౌస్లా, సచివాలయ మండల కన్వీనర్ కారే జోసఫ్, నాయకులు సూరపనేని కల్యాణ్, గిరిబాబాయ్, చిన్ని సత్యదుర్గాప్రసాద్, సత్యనారాయణ, ఆంజనేయులు, సురేష్, రాజేష్, బెనర్జీ, శేఖర్, కఠ్రే నాని, నాగూర్, శ్రీను, చిన్ని, రవి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే బడుగుల అభ్యున్నతి

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



నిడుమోలులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

నిడుమోలు(మొవ్వ): బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని, ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలంలోని నిడుమోలు, మంత్రిపాలెం, అవురుపూడి, చినముత్తేవి, కారకంపాడు, అయ్యంకి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కోట్ల విలుగల ఆర్‌బీకే, సచివాలయ భవనం, వెల్‌నెస్ సెంటర్లను స్థిరాస్థిగా గ్రామాలకు అందించామన్నారు. అలాగే కోట్ల రూపాయలను అర్హతే ప్రామాణికంగా నేరుగా లబ్ధిదారుని ఖాతాల్లోకి వేశామన్నారు. రానున్న ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తులపై వేసి ఎమ్మెల్యేగా తనను, మచిలీపట్నం ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్‌రావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, వైఎస్ ఎంపీపీ డొక్కు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌పై పూలు చల్లి హారతి ఇస్తున్న మహిళ

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



గుడివాడ మార్కెట్‌యార్డ్‌లో పోలింగ్ సామగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ

గుడివాడరూరల్: జిల్లాలో సాధారణ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గుడ్లవల్లేరులో జిల్లా కలెక్టర్ బాలాజీ హోమ్ ఓటింగ్ నిర్వహణ తీరును పరిశీలించారు. తొలుత కలెక్టర్ గుడ్లవల్లేరులో 85 సంవత్సరాలు పైబడిన ఓటర్ పొట్లూరి స్వరాజ్యలక్ష్మిబాయ్ ఇంటి వద్ద హోమ్ ఓటింగ్ బృందం నిర్వహిస్తున్న హోమ్ ఓటింగ్ విధానాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఎన్నికల నిబంధనల మేరకు ఓటరు డిక్లరేషన్ తీసుకోవాలని, సీక్రెట్ ఆఫ్ ఓటింగ్ తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం 85 సంవత్సరాలు పైబడి వయస్సు గల దివ్యాంగులు, పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేయలేని స్థితిలో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందన్నారు. ఈ సౌకర్యాన్ని వారు సక్రమంగా వినియోగించుకునేలా హోం ఓటింగ్ బృందాలు కృషి చేయాలన్నారు. అనంతరం గుడివాడ మార్కెట్‌యార్డ్ ఆవరణలోని ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్ పరిశీలించి ఈవీఎం మిషనింగ్ అంటే బ్యాలెట్ యూనిట్‌లో బ్యాలెట్ పేపర్ సెట్ చేయటం, కంట్రోల్ యూనిట్‌లో అభ్యర్థులు వారి గుర్తులు లోడ్ చేయడం, వాటికి సీల్ వేయడంపై తదితరాలపై అవగాహన కల్పించారు. రిటర్నింగ్ అధికారి పి.పద్మావతి నియోజకవర్గంలో ఈవీఎం కం మిషనింగ్ వివరాలు కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో హోం ఓటింగ్ పీఓ పి.డేవిడ్ రత్నరాజు, మైక్రో అబ్జర్వర్ ఎస్.రామారావు పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పామర్రు: ఎన్నికల సంఘం 85 ఏళ్లు పైబడిన వయస్సు ఉన్న వారు, దివ్యాంగులు, పోలింగ్‌బూత్‌లకు వచ్చి ఓటు వేయలేని స్థితిలో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. పామర్రు నియోజకవర్గంలో జరుగుతున్న హోం ఓటింగ్ నిర్వహణ తీరును గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తొలుత పామర్రు నియోజకవర్గం పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలోని 85 ప్లస్ ఓటరు రాయసావిత్రమ్మ ఇంటి వద్ద హోం ఓటింగ్ బృందం నిర్వహిస్తున్న హోం ఓటింగ్‌ను కలెక్టర్ పరిశీలించారు. పామర్రు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.శ్రీదేవి పామర్రు నియోజకవర్గంలో హోం ఓటింగ్‌కు అర్హత గల 227 మంది ఓటర్ల ఓటు హక్కు వినియోగించుకునేవిధంగా వారి ఇంటి వద్దనే హోం ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొవ్వ తహసీల్దార్, పోస్టల్ బ్యాలెట్ ఏఆర్వో వెంకటలక్ష్మి, హోమ్ ఓటింగ్ బృందంలో పీఓ కీర్తి, మైక్రో అబ్జర్వర్ పి.రవీంద్రబాబు పాల్గొన్నారు.

చంద్రబాబు చెప్పినవి ఎప్పుడూ చేయడు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుడివాడ టౌన్: ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు చెప్పినవి ఎప్పుడూ చేయడు అని, చేయలేనివి చెబుతాడని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టో ద్వారా చంద్రబాబు నాయుడు ప్రజల చెవిలో పువ్వులు పెడుతున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి 58 నెలల పాలనలో ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం, సచివాలయాలు ఏర్పాటు చేసి లక్షా 28 వేల పైబడి ఉద్యోగులను నియమించడంతోపాటు వార్డు వలంటీర్లకు పరోక్షంగా ఉపాధి కల్పించారన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాననడం యువత చెవిలో పువ్వు పెట్టడమేనన్నారు. ఏ శాఖల్లో ఈ ఉద్యోగాలు కల్పిస్తారో ప్రజలకు వివరించాలన్నారు. అటు యువతను, మహిళలను, వలంటీర్లను, వృద్ధులను, దివ్యాంగులను మోసం చేసేందుకు చంద్రబాబు నాయుడు తెరలేపారని, ప్రజలు వీటిని నమ్మబోరన్నారు. ఇక గుడివాడ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి సైతం అదేబాటలో హామీలు వర్షం కురిపిస్తున్నారని, 30 ఏళ్ల క్రితం పట్టణాన్ని వదిలి వెళ్లిన వ్యక్తి ఏనాడూ ఎవరికీ ఏ సాయం చేయని వెనిగండ్ల రాము ఇప్పుడు తాను అన్నీ చేస్తాననడం కూడా నియోజకవర్గ ప్రజల చెవిలో పువ్వు పెట్టడమేనన్నారు. గుడివాడ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి నానిని, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పంచకర్ల వెంకట్, వెంపటి సైమన్, పుల్లేటికుర్తి కృష్ణ, అద్దేపల్లి పురుషోత్తం పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రజా ఆశీర్వాద యాత్ర



వృద్ధుడిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: జగనన్న ప్రభుత్వంలో మీ ఇంటిలో మంచి జరిగి ఉంటేనే మరోసారి ఓట్లు వేసి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోరారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 45వ రోజు ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గురువారం మండలంలోని భాస్కరరావుపేట, సంతోషపురం దళితవాడలలో నాయకులతో కలిసి పర్యటించారు. ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలుకుతూ హారతులు పట్టి, భారీ ర్యాలీగా వెంట కదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, ఆర్బీకే సెంటర్లు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పి ప్రజలు మండల కేంద్రానికి వెళ్లి ప్రయాసలు పడకుండా, పౌర సేవలు, వైద్య సేవలు అన్నీ అందుబాటులోకి తెచ్చిందని పేర్కొన్నారు. ప్రజలంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి నడవడానికి తామంతా సిద్ధమంటూ ముందుకు వస్తున్నారని అన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గౌడ సంఘ అధ్యక్షుడు పోసిన చెంచురామయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, సర్పంచ్‌లు గద్దె ఆనంద్ కుమార్, ద్రోణాద్రి నాగలక్ష్మి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు దనికొండ మేరమ్మ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని ఆదరించండి



మంటాడలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ సతీమణి హేమలీనా

పమిడిముక్కల: అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సతీమణి హేమలీనా పేర్కొన్నారు. మండలంలోని తాడంకిలో జెడ్పీటీసీ సభ్యురాలు ఎనుగు వెంకట రమణకుమారి, సర్పంచ్ జంపాని ధనలక్ష్మి, ఎంపీటీసీ కూచిపూడి శ్రీలక్ష్మితో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పీఏసీఎస్ చైర్మన్ చినబాబు, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ రాంబాబు, నాయకుడు ఏనుగు మస్తాన్‌రావు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేస్తున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి విజ్ఞప్తి చేశారు. మండలంలోని వల్లూరుపాలెంలో గురువారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, పెదపారుపూడి జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు మూల్పూరి హరీష, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు అనురాధ, నాయకులు చింతలపూడి గవాస్కర్‌రాజు, బడుగు శంకర్, దేవరపల్లి చంద్రశేఖర్, కిలారం రామకృష్ణ, శరాబంది పాల్గొన్నారు.



వల్లూరుపాలెంలో ప్రచారం చేస్తున్న కైలే జ్ఞానమణి

కొల్లేరు గ్రామాల అభివృద్ధిని పట్టించుకోని కామినేని



శృంగవరప్పాడులో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: మంత్రిగా పనిచేసిన సమయంలో కామినేని శ్రీనివాస్ కొల్లేరు ప్రజలకు ఏం చేశారని, తిరిగి ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ప్రశ్నించారు. కొల్లేరులంక గ్రామాలైన గుమ్మళ్లపాడు, శృంగవరప్పాడు, గోకర్ణపురంలో ప్రజా ఆశీర్వాదయాత్రలో భాగంగా గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ టీడీపీ పాలనలో మీ కొల్లేరు బిడ్డ జయమంగళకు ఎమ్మెల్సీ ఇస్తామని మోసం చేసిన మాట నిజం కాదా అని అడిగారు. నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ ఇచ్చి అక్కున చేర్చుకున్నారన్నారు. రానున్న జగన్ ప్రభుత్వంలో జయమంగళకు మరింత సముచిత స్థానం దక్కుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ కామినేని శ్రీనివాస్ ఓడినా, గెలిచినా హైదరాబాద్, అమెరికాలో ఉంటారన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర మంత్రిగా పనిచేసిన కామినేని కొల్లేరు సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఇప్పుడు ఓట్ల కోసం కొల్లేరు ప్రజలను మరోసారి మోసం చేయడానికి వస్తున్నారన్నారు. ఎప్పుడు పిలిచిన అందుబాటులో ఉండే డీఎన్నార్, మీ బిడ్డ జయమంగళ కావాలా, నియోజకవర్గంలో నివసించని కామినేని కావాలో తేల్చుకోవాలన్నారు. కొల్లేరు సమస్యల పరిష్కారం ఒక్క జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని, దశాబ్దాలుగా నోచుకుని కొల్లేరు పెద్దింట్లమ్మ వారధి నిర్మించడం ఇందుకు నిదర్శనమన్నారు. తొలుత దివంగత కొల్లేరు నేత సైదు గంగరాజు, అంబేడ్కర్ విగ్రహాలకు నేతలు నివాళి అర్పించారు. వైఎస్సార్ సీపీ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ముంగర నరసింహారావు, సయ్యపురాజు గుర్రాజు, పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వడగాడ్పుల్లో వృద్ధుల పడిగాపులు



మొవ్వ మండలం కూచిపూడిలో పింఛన్ కోసం బారులు తీరిన వృద్ధులు

ముదినేపల్లి రూరల్: సామాజిక పెన్షన్ల పంపిణీ పెద్ద ప్రహసనంగా మారింది. టీడీపీ అనుయాయుల ఫిర్యాదు కారణంగానే మండుటెండల్లో పింఛన్లు పొందడానికి నానా అగచాట్లు పడుతున్నామని వృద్ధులు, వికలాంగులు వాపోతున్నారు. వలంటీర్లపై అక్కసుతో టీడీపీ నేతలు పన్నిన పన్నాగం కారణంగా ఏప్రిల్, మే నెలల్లో పింఛన్ల పంపిణీకి వలంటీర్లు దూరమైన సంగతి విదితమే. ఈ నెల పింఛన్లను బ్యాంకుల్లో జమ చేయడంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మండుటెండల్లో గ్రామాల నుంచి ముదినేపల్లి ఎస్‌బీఐ బ్రాంచి, శ్రీహరిపురం యూనియన్ బ్యాంక్, పెదగొన్నూరు ఇండియన్ బ్యాంక్ చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. మండల వ్యాప్తంగా 9,143 మంది వివిధ రకాల పింఛన్లు పొందుతుండగా ఇవి ప్రతి నెలా రూ.2.74 కోట్లు పంపిణీ చేస్తున్నారు. వీరిలో దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇళ్లవద్దనే పింఛన్లు పంపిణీ చేస్తుండగా, మిగిలిన వారికి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో వారు కాళ్లు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజకీయ కక్షను తమపై తీర్చుకోవడం ఏమిటంటూ పింఛన్‌దారులు ప్రశ్నిస్తున్నారు. ఇందుకు తగిన గుణపాఠం రాబోయే ఎన్నికల్లో చెబుతామంటూ తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కారు.

పింఛన్ కోసం తప్పని తిప్పలు

మొవ్వ: ఈ నెల సామాజిక పింఛన్లు బ్యాంకు ఖాతాల్లో జమచేయడంతో గురువారం మండలంలోని పలు బ్యాంకులు లబ్ధిదారులు, వృద్ధులతో కిటకిట లాడాయి. మే1వ తేదీ సెలవు కావడంతో రెండో తేదీన పింఛన్ లబ్ధిదారులు పెద్ద ఎత్తున బ్యాంకులకు చేరారు. దీంతో లబ్ధిదారులకు తిప్పలు తప్పలేదు. మండలంలోని కాజ, పెదపూడి, భట్లపెనుమర్రు, నిడుమోలు, కూచిపూడి, పెదముత్తేవి, కోసూరు, మొవ్వ గ్రామాల్లోని బ్యాంకుల్లో సిబ్బంది ఊపిరి సలపలేని పరిస్థితి ఏర్పడింది.

పామర్రులో..

పామర్రు: అవ్వా తాతల ఇబ్బందులకు కారణం చంద్రబాబు మాత్రమే అని పెన్షన్ లబ్ధిదారులు వాపోతున్నారు. మే నెలకు సంబంధించిన పెన్షన్‌ను బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయడంతో లబ్ధిదారులు బ్యాంక్‌ల చుట్టూ తిరుగుతున్నారు. మే 1వ తేదీ మేడే కావడంతో బ్యాంకులకు సెలవు. గురువారం ఉదయంనుంచి బ్యాంక్ ల వద్ద పెన్షన్ లబ్ధిదారులు క్యూ కట్టారు. ప్రతినెలా ఒకటో తేదీ ఇళ్లకు వచ్చి వలంటీర్లు పెన్షన్ అందిస్తుంటే చూసి ఓర్వలేని చంద్రబాబు అండ్ కో వలంటీర్లను పెన్షన్‌లకు దూరం చేశారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు పొరపాటున కూడా ఓటు వేసే ప్రసక్తే లేదని పలువురు లబ్ధిదారులు పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన కార్యకర్తలు



ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన కార్యకర్తలు

అవిరిపూడి(మొవ్వ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనకు ఆకర్షితులైన జనసేన కార్యకర్తలు గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. మొవ్వ మండలం అవిరిపూడి, మంత్రిపాలెం, పామర్రు మండలం పసుమర్రు గ్రామానికి చెందిన సుమారు 30 మంది జనసేన కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ కుమార్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.

ఆక్వా రైతు మంగినేని పోతురాజు మృతి



పోతురాజు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, కుటుంబ సభ్యులు

కైకలూరు: ప్రముఖ ఆక్వా రైతు, ఏ టూ జెడ్ అధినేత మంగినేని పోతురాజు (60) అనారోగ్యంతో హైదరాబాదు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. చేప పిల్లలు (సీడ్) సరఫరాలో అనేక రాష్ట్రాల్లో పోతురాజుకు పేరుంది. ఆయన కైకలూరు ఉపసర్పంచ్‌గా కూడా సేవలు అందిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు సంతానం. పోతురాజు మృతిపై ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పలువురు ఆక్వా దుకాణాల యజమానులు, ఆక్వా రైతులు, పోతురాజు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు.